క్లుప్తంగా

బీమా చెక్కు అందజేత

మిర్యాలగూడ అర్బన్ : మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుంచెం శ్రీనివాస్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. అతడు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగిఉండటంతో పార్టీ బీమా రూ.2లక్షలు మంజూరైంది. ఆ చెక్కులను మంగళవారం అతడి భార్య కుంచెం లక్ష్మమ్మకు జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండిగల యాదమ్మశ్రీనివాస్, నాయకులు శిరీష, తరంగిణి, శేఖర్‌రెడ్డి, నాగేందర్, ఎల్లయ్య, వీరేషం, ఎర్రయ్య పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన త్వరలో పూర్తి

మిర్యాలగూడ టౌన్ : ఓటరు నమోదు దరఖాస్తులను వారం రోజుల్లో పూర్తి చేస్తామని, బీఎల్ఓలు సమ్మెలో ఉన్నందునా సూపర్‌వైజర్లతో పరిశీలన చేపట్టామని తహసీల్దార్ ఎస్ హరిబాబు తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని దామరచర్ల, వేములపల్లి, మాడుగులపల్లి, అడవిదేవులపల్లి, మిర్యాలగూడ మండలాలతో పాటు మున్సిపాలిటీలో 23061 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. ఫాం-6లో 7831, ఫాం-7లో 5020, ఫాం-8లో 910 దరఖాస్తులు రాగా ఇప్పటి వరకు ఫాం-6 దరఖాస్తులు పరిశీలిన పూర్తి అయిందన్నారు. ఓటరు నమోదు కోసం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ దరఖాస్తులు చేసుకునే అవకాశం ఈనెల 19వ తేదిన ముగిసిందన్నారు.

22న కల్లు గీత కార్మికుల మహాధర్నా

హాలియా : ఈనెల 22న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న 'హలో గీతన్న..చలో హైదరాబాద్' కల్లు గీత కార్మికుల మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం అనుముల మండల అధ్యక్షుడు కాట్నం యాదగిరి గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం హాలియా పట్టణంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు వేముల కొండ పుల్లయ్య, యాచారం సర్పంచ్ చెదురుపల్లి రాములు, మండల ప్రధాన కార్యదర్శి నర్సింగ్ సైదులు గౌడ్, ఉపాధ్యక్షుడు కాసాని సత్తయ్య, గౌడ్, కాట్నం పరమేష్ గౌడ్, పందుల సైదులు గౌడ్, వడ్డగోని యాదయ్య గౌడ్, దేవరకొండ లింగమయ్య, కాట్నం కృష్ణ, నర్సింగ్ బ్రహ్మం, బొడ్డు ఈశ్వర్ పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలి

కొండమల్లేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రకటించిన రుణమాఫీని రైతులకు వర్తింపజేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో ఉన్న సెంట్రల్ బ్యాంక్‌లో రైతుల రూ. లక్ష రుణమాఫీ రెన్యూవల్ చేయడంలో బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఈ మేరకు రైతులతో కలిసి బ్యాంక్ మేనేజరు కలిసి మాట్లాడారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్‌యాదవ్, దామోదర్, రైతులు ఉన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

చందంపేట : గర్భిణులు సంపూర్ణ పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సత్యకుమారి అన్నారు. పోషణ మాసంలో భాగంగా మంగళవారం చందంపేట మండలంలోని గుంటిపల్లి గ్రామపంచాయతీలో అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పోషకాహారం, ముర్రుపాలపై అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తాగించాలని సూచించారు. ఆకు కూరలు, పప్పు దినుసులు, ఐరన్‌తో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి

డిండి : ప్రభుత్వ పాఠశాలలలో పని చేస్తున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశానికి ఆయన హాజై మాట్లాడారు. ఈ సమావేశంలో ఆ సంఘం మండలాధ్యక్షుడు బూషిపాక లింగమయ్య, లక్ష్మయ్య, అలివేలు, పద్మ, ఈశ్వరమ్మ, గెల్వమ్మ, పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

త్రిపురారం : ఇంటితో పాటుగా చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ అనుముల పాండమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో స్వచ్ఛతా హీ వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా త్రిపురారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పాండమ్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సిద్ధమవుతున్న ఖిలా పార్కు

- రూ.5కోట్లతో నిర్మిస్తున్న ప్రభుత్వం
- ఇప్పటికే 90శాతం పనులు పూర్తి
- దసరా లోపు అందుబాటులోకి..


పార్కులో పూర్తయిన వాకింగ్ ట్రాక్స్

దేవరకొండ : 13వ శతాబ్దంలో పద్మనాయక వంశీయుల కాలం నాటి నిర్మాణం..శత్రుదుర్భేద్యమైన కట్టడం..రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా దేశ, విదేశాల నుండి ఎంతో మంది పర్యాటకులను ఆకట్టుకుంటున్న ప్రాచీన ప్రాశస్త్య కట్టడంగా గుర్తింపు పొందింది దేవరకొండ పట్టణంలోని ఖిల్లా దుర్గం.. దేవరకొండ లోని ఖిల్లాకు అదనపు హంగులు అద్దే ప్రయత్నంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఖిల్లా ప్రాంగణంలో రూ.5కోట్ల వ్యయంతో 4.33ఎకరాల విస్తీర్ణంలో పార్క్ ఏర్పాటుకు చేపట్టిన పనులు ఇప్పటికే పూర్తికావచ్చాయి. దసరాలోపు పట్టణ ప్రజలకు పార్క్ అందుబాటులోకి రానుందని సంబంధిత మున్సిపల్ అధికారులు పేర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ నుండి నగరపంచాయతీ ఆపై మున్సిపాలిటీగా ఏర్పాటైన దేవరకొండ సిగలో మరో మణిహారం కానుంది ఈ పార్కు. అందులోనూ ప్రాచీన కట్టడంగా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన దేవరకొండ ఖిల్లా ఆవరణలో పార్క్ ఏర్పాటు కానుండడంతో పట్టణ ప్రజలకు మరింత ఆహ్లాదం పంచనుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార చిహ్నం పూర్ణకుంభం ఖిల్లా కట్టడాల్లో పలు చోట్ల దర్శనమిస్తాయి. ప్రాచీన కట్టడానికి వన్నె తీసుకొచ్చే ప్రయత్నంలో భాగంగా దేవరకొండ ఖిల్లా ఆవరణలో చేపట్టిన పార్క్ నిర్మాణ పనులు ఇప్పటికే 90శాతం పూర్తయినట్లు సంబంధిత అధికారులు పేర్కొంటున్నా రు.

దసరాలోగా..

పార్క్ ఏర్పాటుకు సంబంధించి పనులు ఇప్పటికే పూర్తయి దసరాలోగా అందుబాటులోకి రానుంది. 4.33ఎకరాల స్థలంలో పార్క్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించి అధికారులు పనులు చేపట్టారు. పార్క్ నిర్మాణ పనుల్లో భాగంగా ఇప్పటి వరకు దాదాపు 90శాతం పనులు పూర్తి కాగా ప్లాంటేషన్ పనులు కొనసాగుతున్నాయి. కాగా పార్క్ నిర్మాణంలో భాగంగా ఎంట్రెన్స్ కంపౌండ్‌వాల్, వాటర్ డ్రెయినేజీ సిస్టమ్, ఎంట్రెన్స్ ఆర్చి, టాయిలెట్స్, ఫుడ్ కోర్ట్, వాకింగ్‌ట్రాక్స్, ల్యాండ్ స్కేపింగ్, టెన్నిస్ కోర్ట్, సిట్టింగ్ గ్యాలరీల పనులు ఇప్పటికే పూర్తికాగా చిన్నపిల్లల ఆటస్థలం, ఓపెన్ జిమ్ పనులు పురోగతిలో ఉన్నాయి.


ఖిలాపై నుండి పార్క్ వ్యూ

పనులు త్వరగా పూర్తి చేయాలి



దేవరకొండ పట్టణంలోని ఖిల్లా ఆవరణలో కొనసాగుతున్న పార్క్ నిర్మాణ పనులు పూర్తయితే దేవరకొండ ప్రాంత ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులోకి రానుంది. పార్క్ నిర్మాణంలో భాగంగా చేపట్టిన పనులను అధికారులు త్వరితగతిన పూర్తి చేసి పార్క్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. ఖిల్లా దుర్గం ఆవరణలో చేపట్టిన పార్క్ నిర్మాణ పనులు పూర్తయితే దేవరకొండ కొత్త శోభను సంతరించుకోనుంది.

– అంకూరి నర్సింహ

నెల రోజుల్లో అందుబాటులోకి



పార్క్ ఏర్పాటుకు సంబంధించిన పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం.ఇప్పటి వరకు దాదాపు 90శాతం పనులు పూర్తయ్యాయి. కాగా ఇప్పటికే డ్రెయినేజీ సిస్టం, కాంపౌండ్ వాల్, ఎంట్రెన్స్ ఆర్చి, టాయిలెట్స్, ఫుడ్‌కోర్ట్ పనులు పూర్తి కాగా ప్లాంటేషన్ పనులు పురోగతిలో ఉన్నాయి. పార్క్ నిర్మాణ పనులు పూర్తి చేసి నెల రోజుల్లో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాం.

– రాజు, మున్సిపల్ ఏఈ, దేవరకొండ

'శ్రీ గజానన విజయం' పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్క రిస్తున్న ఎమ్మెల్సీ వాణీదేవి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది నెమ్మికంటి సోమన్న మరాఠీ భాషలో ఉన్న శ్రీ గజానన విజయం పుస్తకాన్ని గతంలో తెలుగులోకి అనువదించారు. ఆ పుస్తకాన్ని ఆయన కుమారులు ముద్రించారు.మంగళవారం ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇలాంటి పుస్తకాలు ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, నెమ్మికంటి గౌరీశంకర్, నెమ్మికంటి రమాశంకర్, ఉమాశంకర్, నెమ్మికంటి అంబాశంకర్, ఎన్‌వీటీ, ఉమామహేశ్వర్ , తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి


చింతపల్లి : దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చింతపల్లి : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదింపజేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వింజమూరి కృష్ణయ్య మాదిగ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పార్లమెంట్‌లో బిల్లు ఆమోదించాలని కోరుతూ రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సందే యేసు, వస్కుల భారతయ్య, నల్లా శంకర్, నల్లా వెంకటయ్య, ఊరె భాస్కర్, నల్లా కాశయ్య, శ్రీనయ్య, రామకృష్ణ, నగేశ్, సూరిబాబు, క్రాంతి పాల్గొన్నారు.

దేవరకొండ : కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి మొండికత్తి లింగన్న డిమాండ్ చేశారు. ఈనెల 21, 22తేదీల్లో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం దేవరకొండ రహదారి బంగ్లాలో ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎర్ర అంజనేయులు రేవూరి గురువయ్య,మాతంగి సైదులు, ఆకారపు సందీప్, చిన్న లింగం, పండ్లగిరి, వెంకటయ్య, ముత్యాలు, తదితరులున్నారు.

పెద్దఅడిశర్లపల్లి : ప్రస్తుత పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు బిల్లుకు చట్టబద్ధత కల్పించి బీజేపీ మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీస్ దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోతెం సహదేవుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే ఎస్సీ వర్గీకరణకు బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ నాయకులు మారుపాకుల గోపాల్, నాగరాజు, పేర్ల కొండల్, యాదగిరి, లింగయ్య, రామలింగయ్య, నరేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం


సర్పాపురంలో ఆరు గ్యారంటీ పథకాలపై ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ : విజయభేరి బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లో అధికారంలోకి రావడం ఖాయమని సీడబ్లూసీ మెంబర్ వైద్యనాథం అన్నారు. సోమవారం దామరచర్ల మండలంలోని సర్పాపురం గ్రామంలో ఆరు గ్యారెంటీ పథకాలపై ఆయన డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్ఆర్‌లతో కలిసి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా అమలు చేసిందో అదే విధంగా తెలంగాణాలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు నర్సిరెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాస్, బాలునాయక్, పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం


వినోద్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

వేములపల్లి : మండలంలోని రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఏలేటి వినోద్‌కుమార్ ఇటీవల జిల్లా ఉపాధ్యాయ అవార్డు అందుకోగా మంగళవారం ఆయనను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం భూక్యా లక్ష్మణ్‌నాయక్, మంగళ, జగన్మోహన్, వినోద్‌కుమార్, అమరేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

ముగిసిన బహుజన చైతన్య సైకిల్ యాత్ర

హాలియా : బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో హాలియాలో నిర్వహిస్తున్న బహుజన సింహగర్జన సభను విజయవంతం చేయాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు చేపట్టిన బహుజన చైతన్య సైకిల్ యాత్ర మంగళవారం అనుముల మండలంలోని ముగిసింది. ఈ సందర్భంగా బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదిమల్ల వెంకటేశ్ హాలియా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఆ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బత్తుల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటేశ్వర్లు, కోశాధికారి రేపాక నరసింహ, నియోజకవర్గ మహిళా కన్వీనర్ బైరాగి విజయ, వివిధ మండలాల అధ్యక్షులు జిల్లా మధు, ముత్యాలు, రమేష్, రాజు ఉన్నారు.

పెట్రోల్ బంక్‌ల తనిఖీ


పెట్రోల్ బంక్ ను తనిఖీ చేస్తున్న సివిల్ సప్లయ్ అధికారులు

మిర్యాలగూడ : పట్టణంలోని బంగారుగడ్డ ఐఓసీఎల్, దామరచర్ల మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్‌లను సివిల్ సప్లయ్ అధికారులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి సేల్స్, నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ జావేద్ మాట్లాడుతూ పెట్రోల్ బంకులను తప్పనిసరిగా మౌలిక వసతులతో ఏర్పాటు చేసుకోవాలన్నారు. మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, ఎయిర్ మిషన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోజువారి పెట్రోల్, డీజిల్ అమ్మకాలపై రికార్డుల నిర్వహణ సక్రమంగా చేపట్టాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలను కచ్చితంగా పాటించాలన్నారు. సివిల్ సప్లయ్ కమిషనర్, డీసీఎస్ఓ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఐఓసీఎల్ సేల్స్ అధికారి షేక్ మొగల్‌వలీ, సివిల్ సప్లయ్ ఆర్ఐ సురేందర్‌సింగ్ తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి


మిర్యాలగూడ : మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతామహాలక్ష్మి


చింతపల్లి : మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

కొండమల్లేపల్లి : అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు చేపట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మె మంగళవారంతో 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. కాగా సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలో చెవిలో పువ్వుతో ఒంటికాలుపై నిల్చొని నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు కోట్ల శోభ, జ్యోతి, రజిత, విజయలక్ష్మి, అంజలి, అనురాధ, మమత, తేజవతి, బేబి, కవిత, జయంతి, విజయ, సుజాత, అలివేలు, వెంకటమ్మ, నీలాబాయిఇ, పద్మ, భాగ్య, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అంగన్‌వాడీల తొమ్మిదో రోజు సమ్మెలో భాగంగా చింతపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయూఐసీ నాయకులు నారి అయిలయ్య, నూనె వెంకటేశ్వర్లు, పాండురంగారావు, వెంకటయ్య, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, సరిత, సుమతమ్మ, అంజలి, యాదమ్మ, శోభ, నిర్మల, పద్మ తదితరులు పాల్గొన్నార

సమ్మె కార్మికుల హక్కు

మిర్యాలగూడ టౌన్ : సమ్మె కార్మికుల హక్కు అని అంగన్‌వాడీ అసోసియేషన్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి సీహెచ్ సీతామహాలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్‌అండ్ హెల్పర్స్ (సీఐటీయూ, ఏఐటీయూసీ) యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె 9వ రోజుకు చేరింది. ఈ సమ్మె శిబిరాన్ని ఆమె సందర్శించి ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీలు శాంతియుతంగా సమ్మె చేస్తుంటే అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి దౌర్జన్యంగా తాళాలు పగటగొట్టడం ఆపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అంగన్‌వాడీలతో పూర్తిస్థాయిలో చర్చలు జరపకుండా నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. అంగన్‌వాడీలపై అనుచిత వాఖ్యాలు చేసే తెలంగాణాలోని ప్రజా ప్రతినిధులు నోరు అదుపులో పెట్టుకోని మాట్లాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, సీపీఐ మండల కార్యదర్శి ఎండీ సయీద్, నాయకులు ధీరావత్ లింగానాయక్, జిల్లా యాదయ్య, అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ నాయకురాళ్లు బైరెడ్డి రాణి, బొందు పార్వతీ, సీహెచ్ సుజిత, ప్రమీల, వజ్రమ్మ, తుడి అరుణ, కారంపాడి భవాని, బి. నాగమణి, వి. భవాని, ఝాన్సీ, శ్రీదేవి, జూలకంటి మల్లేశ్వరీ, సైదాబి, లక్ష్మమ్మ, సీతమ్మ, ఐద్వా జిల్లా నాయకురాలు వరలక్ష్మి, మందుల అరుణ, గోవర్ధన, పులమ్మ, యూటీఎఫ్ రాష్ట్ర నాయకురాలు నాగమణి తదితరులున్నారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన


దేవరకొండ : మాట్లాడుతున్న ఆర్డీఓ , డీఎస్పీ

నాగార్జునసాగర్ : సాగర్‌లోని కొత్త బ్రిడ్జి వద్ద వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య మంగళవారం పరిశీలించారు. ప్రతీ ఏడాది నల్లగొండనుండి వచ్చే వినాయక విగ్రహాలను 14వ మైలువద్ద ఎడమకాల్వలో నిమజ్జనం చేసేవారు. ఈ ఏడాది కృష్ణాపరివాహక ప్రాంతంలో సరిన వర్షాలు కురవకపోవడంతో వరదలు రాక సాగర్‌జలాశయంలోకి నీరు చేరలేదు. దీంతో ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయలేదు. ఆ విగ్రహాలు ఈ సారి నాగార్జునసాగర్‌కు తీసుక వచ్చే అవకాశముంది. టెయిల్‌పాండ్ నిర్మాణం అనంతరం కొత్త బ్రిడ్జి వద్ద ఏడాది పొడవున నాగార్జునసాగర్ ప్రాజెక్టు వరకు కృష్ణానదిలో నీరు ఉంటుంది. ఇక్కడ వినాయకుల నిమజ్జనాలకు అనువైన ప్రాంతంగా అధికారులు గుర్తించారు. ఆయన వెంట మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి, పెద్దవూర తహసీల్దార్ సరోజ, నాగార్జునసాగర్ ఎస్ఐ సంపత్‌గౌడ్, ఆర్ఐ శ్రీనివాసరెడ్డి, స్థానిక రాష్ట్ర నాయకులు కర్ణబ్రహ్మానందరెడ్డి తదితరులు ఉన్నారు.

పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

దేవరకొండ : పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు, డీఎస్పీ గిరిబాబు అన్నారు.మంగళవారం దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శాంతిసంఘం సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. నిమజ్జనం చేసే ప్రదేశాల్లో అన్ని ఏర్పాటు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం పలువురు ఉత్సవ కమిటీ సభ్యులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో సీఐ నాగభూషణరావు, చైర్మన్ నర్సింహ, కమిషనర్ వెంకటయ్య, సభ్యులు పాల్గొన్నారు.

తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

చింతపల్లి : తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం 'మన ఊరు – మన ప్రభుత్వం – మన పథకాలు' కార్యక్రమంలో భాగంగా మండలంలోని బోత్యతండాలో రూ.70లక్షలతో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గిరిజన సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, కొర్ర దీప్‌లాల్, ఎంపీటీసీ బిక్కునాయక్, ఉజ్జిని నరేందర్‌రావు, వింజమూరి రవి తదితరులు పాల్గొన్నారు.

రావుల అనిల్ మృతి బాధాకరం

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామానికి చెందిన రావుల అనిల్ మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం గ్రామంలో అనిల్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సమయపాలన పాటించని ఉపాధ్యాయులు


ఊట్లపల్లి యూపీఎస్‌లో టీచర్లు రాకపోవడంతో అసెంబ్లీ నిర్వహించుకుంటున్న విద్యార్థులు

పెద్దవూర : విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే సమయపాలన పాటించడం లేదు. మంగళవారం పెద్దవూర ఊట్లపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉదయం 9.45 గంటలకు ఉపాధ్యాయులు ఎవరూ రాకపోవడంతో విద్యార్థులే అసెంబ్లీ నిర్వహించకున్నారు. ఈవిషయంపై గ్రామస్తులు ఎంఈఓ కు ఫోన్ చేశారు. వారికి షోకాజ్ నోటీసులు అందజేయనున్నట్లుతెలిపారు. ఇదిలా ఉంటే అసెంబ్లీ తరువాత ఒక ఉపాధ్యాయురాలు, పది గంటల తరువాత మరో ఇద్దరు టీచర్లు పాఠశాలకు వచ్చారు. ఈ విషయంపై హెచ్ఎం వివరణ కోరగా తాను రెగ్యులర్‌గా సమయానికి వస్తా కాని ఈ రోజు బండి కిందపడటంతో గాయాలయ్యాయి. అందుకే ఆలస్యమైనట్లు తెలిపారు.

మహిళా బిల్లు కేంద్ర కేబినెట్ ఆమోదంపై హర్షం


మిర్యాలగూడ టౌన్ : ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, మహిళలు

మిర్యాలగూడ టౌన్ : చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదించడాన్ని హర్షిస్తూ మంగళవారం బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో పట్టణంలోని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు, హన్మంత రెడ్డి, బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కొండేటి సరితలు భాగ్యమ్మ, యాదమ్మ, రేణుక, విజయలక్ష్మి, సునిత పాల్గొన్నారు.

పెద్దవూర : మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్ర కేబినెట్ ఆమోదించటం చరిత్రాత్మక నిర్ణయమని బీజేపీ రాష్ట్ర నాయకురాలు కంకణాల నివేదితారెడ్డి అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడారు. దేశ మహిళల తరుపున, తెలంగాణ రాష్ట్ర మహిళల తరుపున కేంద్ర మంత్రి వర్గానికి, పీఎం నరేంద్రమోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గాంధీపార్క్ పాఠశాలలో నల్లాల ధ్వంసం


ధ్వంసమైన నల్లాలు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని గాంధీపార్క్ పాఠశాలలో నల్లాలను విరగొట్టడంతో పాటు నీటి వపైపు లైన్ ధ్వంసం చేశారు. గత రెండు రోజులుగా స్కూళ్లకు సెలవు రావడంతో తాళం వేసిన ఉపాధ్యాయులు మంగళవారం స్కూల్ తెరిచి చూసే సరికి నల్లాలు ధ్వంసమై ఉన్నాయి. అంతేగాకుండా పాఠశాలలోని బాత్‌రూంలు, వంటగదికి వెళ్లే నల్లా కనెక్షన్ల పైప్‌లైన్లను పూర్తిగా ధ్వంసం చేశారు. రాత్రి సమయంలో స్కూల్ గోడను దూకిన కొంత మంది ఆకతాయిలు పాఠశాలలో గంజాయి సేవించి ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వన్ టౌన్ పోలీసులకు స్కూల్ చైర్మన్ సీహెచ్ లక్ష్మీనరసింహా ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దివ్యాంగ క్రీడాకారుడికి క్రికెట్ కిట్ అందజేత


కిట్ అందజేస్తున్న డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి

త్రిపురారం : ఈ నెల 28వ తేదీ నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు డిఫరెంట్లీ ఏబుల్డ్ క్రికెట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(డీసీసీఐ), సనాతన సేవా సంస్థ ఉదయపూర్, రాజస్థాన్ ప్రభుత్వం సంయుక్తంగా టీ-20 మూడో జాతీయ స్థాయి దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్‌ను ఉదయపూర్‌లో నిర్వహిస్తుంది. ఈ టోర్నీకి త్రిపురారం మండలంలోని మాటూర్ గ్రామానికి చెందిన ధనావత్ వస్త్రాం నాయక్ ఎంపికయ్యాడు. అయితే వస్త్రాం నాయక్ ఆటోర్నిలో పాల్గొనడానికి క్రికెట్ కిట్ లేక ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులతో సమాచారం తెలుసుకున్న డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి రూ. 20 వేల విలువైన క్రికెట్ కిట్‌ను వస్త్రాంనాయక్‌కు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి మండలానికి జాతీయ స్థాయిలో పేరు తీసుకురావాలని సూచించారు. క్రీడా కారులకు ఎళ్లవేలలా చేయూతనందిస్తానన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

మిర్యాలగూడ : రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆశ వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరోనా కాలంలో ఆశ వర్కర్లు ప్రజలకు అందించిన వైద్య సేవలు ఎనలేనివన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారి శ్రమను గుర్తించి రూ.26వేల కనీస వేతనాన్ని, రూ.50లక్షల బీమాను, ఉద్యోగ భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే ఈనెల 25నుంచి ఆశ వర్కర్లు సమ్మెలోకి వెళ్తారని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే ఆశ వర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలనారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లు గౌతంరెడ్డి, నాయకులు వినోద్‌నాయక్, లక్ష్మీనారాయణ, బైరం దయానంద్, ఆశవర్కర్లు జయమ్మ, ఇందిరా, పద్మ, శారద, కవిత, శ్రీదేవి పాల్గొన్నారు.